# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 8: ప్రతినిధి
శివ సాయి ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.177 మంది లబ్ధిదారులకు రూ. కోటి 79 లక్షల చెక్కులను పంపిణీ చేసిన మహేందర్ రెడ్డి.

పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చేమకూర మల్లారెడ్డి,సీనియర్ నాయకుడు వజ్రేష్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగ్ యాదవ్.
మేడ్చల్ నియోజకవర్గం లో 584 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 90 లక్షల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశాం : మహేందర్ రెడ్డి

# అల్ఫోర్స్ జీనియస్ స్కూలు విద్యార్థులు కరాటే లో బెల్టుల ప్రభంజనం




జనసముద్రం న్యూస్,డిసెంబర్ 8: (కరీంనగర్ ప్రతినిధి): హుజురాబాద్ ఆల్ ఫోర్స్ జీనియస్ స్కూలు విద్యార్థులు కరీంనగర్ లో జరిగిన పాఠశాల కరాటే కాంపిటీషన్లో అనేకమంది విద్యార్థులు రకరకాల బెల్టులను పొందినారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అయిన డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రమశిక్షణ అదేవిధంగా ఆరోగ్యమే మహాభాగ్యం కనుక పిల్లలు మొదట ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు భవిష్యత్తులో కావలసినటువంటి వారి యొక్క లక్ష్యాన్ని చేరుకుంటారు. కనుకప్రతిఒక్కరువీటియొక్కప్రాముఖ్యతను తెలుసుకోవాలని పిల్లలకి వచ్చిన తల్లిదండ్రులకు తెలియజేశారు.

కార్యక్రమంలో కరీంనగర్లో జరిగినఈ విషయాన్ని పురస్కరించుకొని కరాటే మాస్టర్స్ మోహిజ్ మరియు తన మాస్టర్ ఇంకా ఇతర నైపుణ్యాలు పాల్గొన్నారు.

దీనిని పురస్కరించుకొని హుజురాబాద్ ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# అనాధ పిల్లలతో జన్మదిన వేడుకలు...

జనసముద్రంన్యూస్ డిసెంబర్ 8: (కరీంనగర్ ప్రతినిధి): మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకురాలు కొయ్యల శ్రీదేవి జన్మదిన పురస్కరించుకొని సుమారు 50 మంది పేదలకు అన్నదానం చేశారు. శ్రీదేవి జన్మదిన పురస్కరించుకొని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీదేవి జన్మదినం సందర్భంగా కొంతమంది పేదవారికి భోజనం పెట్టినందుకు ఆనందంగా ఉందన్నారు. జన్మదినం, వివాహ వేడుకలు చేసుకునేవారు ఆర్భాటాలకు వెళ్లకుండా పేదవారికి సాయం చేస్తే దేవుడికి చేసినట్లే అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, మొలుగు సృజనాపూర్ణ చందర్, రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, శంతన్‌రెడ్డి,మంజుల,కొండ్రజీవిత తదితరులు పాల్గొన్నారు.



# పాగుట్టుకున్న మొబైల్స్ ని అప్పగించిన చిన్న శంకరంపేట్ SI

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 8:
చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా:
పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను CEIR ద్వార trace చేసి బాధితులు అయిన హైదరాబాద్ కి చెందిన రవీందర్ నార్సింగి కి చెందిన శ్రీనావాస్ సూరారం కి చెందిన భాను శంకరంపేట ఆర్ కి చెందిన రవితేజ కి శంకరంపేట్ si నారాయణ గారు అందించారు. ఎవరు అయిన ఫోన్ పోగొట్టుకుంటే CEIR లో applyచేసుకోవాలి అని ఆయన తెలిపారు.




# రైతుల కష్టం రబంధుల పాలు

జనసముద్రంన్యూస్,డిసెంబర్ 8:
ఉభయ గోదావరి జిల్లాలు:
ఉమ్మడి గోదావరి జిల్లాలో రైతులు కష్టాలు రబంధుల పాలు అన్నట్టు ఉంటున్నాయి. పండించిన పంట సొంత రైతులైన, కౌలు రైతులైన ధాన్యం శావుకారులు మరియు మధ్య వ్యక్తులు లేకుండా అమ్మే పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో లేకుండా పోయింది. గత వైస్సార్సీపీ ప్రభుత్వం లో అయినా, నేడు కూటమి ప్రభుత్వం లో అయినా మధ్య వ్యక్తులదే పై చేయి. బంగారం తాకట్టు పెట్టి, కరంటు చార్జీలు కట్టి, భూమి పన్ను కట్టి, నాన్న తంటాలు పడి పండించిన రైతులకు మిగిలేది మాట్టే. సావుకారులకు ఇన్కమ్ టాక్స్ లు ఉండవు. అటు మిల్లులు ఇటు రైతులు నష్టపోతున్న. ధాన్యం శావుకారులు మాత్రం నష్టపోరు. వీళ్లకి ఏమి అనుమతులు తో సంబంధం ఉండదు.

ఏలూరు జిల్లాలో ఉంగుటూరు మండలం లో ధాన్యం సావుకారులు 2నుంచి 3 రూపాయలు వాడితో రైతులకు పెట్టుబడి పెట్టి లూటి చేస్తున్న పట్టించుకోని అధికారులు, రైతులకైనా సంచులు అందుబాటులో ఉంచుతారో లేదో



కానీ సావుకరు వస్తే మాత్రం సంచి అందుబాటులోకి వస్తుంది,దీనికి రైతు భరోసా కేంద్రాలు అడ్డాగా నిలుస్తున్నాయి అని, ధాన్యం సావుకారులు సరఫరా చేసే ఎరువులు లకు, పురుగుమందులకు ధరలు లో నియంతనా ఉండదా అని సొంత, కౌలు రైతులు వాపోతున్నారు.

(తరువాయి వీవరాలతో రేపటి సంచికలో...)